# గుంజేడు ముసలమ్మ జాతరలో రెండో రోజు భక్తుల రద్దీ

## మొక్కులు చెల్లించుకుంటున్న ఆదివాసీలు







**తొలి సమయం కొత్తగూడ 05 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండలం గుంజేడు గ్రామ పరిసర ప్రాంతంలో ఆదివాసీల ఆరాధ్య దైవంగా పేరుగాంచిన గుంజేడు ముసలమ్మ మహా జాతర ఘనంగా కొనసాగుతోంది. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో రెండవ రోజు గురువారం భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ మహా జాతరలో గిరిజనులు సంప్రదాయ పూజలు నిర్వహిస్తూ గుంజేడు ముసలమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తున్నారు. భక్తులుకొబ్బరికాయలు కొట్టడం, బోనాలు సమర్పించడం, కోడి పూజలు చేయడం వంటి సంప్రదాయ ఆచారాలను నిర్వహిస్తూ అమ్మవారి ఆశీస్సులు కోరుతున్నారు. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటూ అమ్మవారి కృప కోసం ప్రార్థనలు చేస్తున్నారు.జాతర సందర్భంగా గ్రామ పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. గిరిజన మహిళలు సంప్రదాయ వేషధారణలో పూజలు నిర్వహించగా, యువకులు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు, హారతులు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు మరియు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ జాతర మరొక రోజు పాటు కొనసాగనున్న నేపథ్యంలో ఇంకా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు. గుంజేడు ముసలమ్మ జాతర ప్రాంతీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఆధ్యాత్మిక ఉత్సవంగా పేరుపొందింది.

# మొల్లమాంబ విగ్రహావిష్కరణకు

## 25 వేల ఆర్థిక సాయం

**వెంకటాపురం గ్రామ సర్పంచ్ కుటుంబ సభ్యులు**

**ఎల్ల గౌడ్ ,శ్రీనివాసులు గౌడ్**



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 5**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యం లో మొల్లమాంబ విగ్రహావిష్కరణ జరుపుతున్న సందర్భంలో గ్రామ శాలివాహన సంఘ సభ్యులు గ్రామ సర్పంచ్ గారిని ఆర్థిక సాయం ఇవ్వాలని కోరగా కుటుంబ సభ్యులు ఎల్ల గౌడ్ శ్రీనివాస్ గౌడ్ 25వేల రూపాయలు శాలివాహన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శాలివాహన సంఘం గ్రామ అధ్యక్షులు నరేష్ కార్యదర్శి బాల్రాజ్ సంఘం సభ్యులు దశరథం రమేష్ కు అందించడం జరిగింది కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న గ్రామ శాలివాహన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంప చెట్లను తొలగించిన 12వ వార్డు

## కౌన్సిలర్ వల్లపు రెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి





**తొలి సమయం పెబ్బేరు మార్చి 5**

పెబ్బేర్ మున్సిపల్ పరిధి 12వ వార్డులో కౌన్సిలర్ వల్లపు రెడ్డి సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో హై స్కూల్ గ్రౌండ్ లో విద్యార్థుల క్రీడ ప్రాంగణం సౌకర్యార్థం క్రీడ ప్రాంగణాన్ని కంపచెట్లు తొలగించి బుల్డోజర్ తో క్రీడా ప్రాంగణాన్ని చదును చేయించి మరియు టాయిలెట్స్ పునర్నిర్మాణం చేయించడం జరిగింది,ఈ సందర్భంగా టీచర్స్ జి నరసింహ గౌడ్, మండ్ల కురుమూర్తి, మౌనిక, ఎం జయ, జడ్.పి.హెచ్.ఎస్ పెబ్బేరు మణెమ్మ,సాయి గీత, బాలమని, అరుణ కుమారి, వాణిశ్రీ,డి కృష్ణయ్య, ఏం నరసింహ,డి బిసన్న, జీ రవి, మరియు బసాల వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్, సురేష్, సదానందం, సత్యనారాయణచారి, పాల్గొన్నారు.

# ఎల్లైడ్ ఏఆర్ 243 మిర్చి రకంతో

## రైతులకు కాసుల వర్షం

**తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఏఆర్ 243 తోనే సాధ్యమంటున్న రైతులు**





**తొలిసమయం, కొత్తగూడెం, మార్చి 5 :**

ప్రస్తుత వ్యవసాయ రంగంలో మేలైన విత్తన ఎంపిక రైతు విజయాన్ని నిర్ణయిస్తోంది. ఈ క్రమంలోనే 'ఎల్లైడ్ ఏఆర్ 243' రకం మిర్చి విత్తనాలు సాగు చేసి రైతులు అద్భుతమైన దిగుబడులతో లాభాల బాటలో పయనిస్తున్నారు. నాణ్యమైన దిగుబడి, తెగుళ్లను తట్టుకునే శక్తి ఈ రకం ప్రత్యేకతగా నిలుస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలనల ప్రకారం ఈ రకాన్ని సాగు చేస్తున్న రైతులు సగటున ఎకరానికి 20 నుండి 25 క్వింటాళ్ల వరకు దిగుబడిని సాధిస్తున్నారు. ఇతర సాధారణ రకాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ ఫలితంగా చెప్పవచ్చు. క్వింటాకు సుమారు రూ. 19,000 ధర వస్తుండడంతో రైతు ఆశించిన స్థాయిలో భారీ ఆదాయాన్ని గడించగలుగుతున్నారు. ఈ రకం మొక్కలు వైరస్, వాతావరణ మార్పులను సమర్థవంతంగా తెగుళ్లను తట్టుకుంటాయి. కాయలు ఆకర్షణీయమైన రంగు, పొడవు, కారం కలిగి ఉండటంతో మార్కెట్లో వీటికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతోనే గరిష్ట లాభాలు పొందవచ్చని ఏఆర్ 243 రకం నిరూపించిందని వ్యవసాయ నిపుణులు, రైతులు అభిప్రాయపడుతున్నారు. అధిక దిగుబడి సాధించాలనుకునే మిర్చి రైతులకు 'ఎల్లైడ్ ఏఆర్ 243' ఒక గొప్ప వరమని సాగు చేస్తున్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# దశాబ్దాల కల సాకారం..

## మంత్రి సీతక్క చిత్రపటానికి గ్రామస్థుల పాలాభిషేకం



**తొలి సమయం కొత్తగూడ 05 ఫిబ్రవరి 2026**

ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రహదారి నిర్మాణం ప్రారంభం కావడంతో ములుగు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరి శాయి. గ్రామాల సమస్యలను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయించి రహదారి పనులు ప్రారంభించేలా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న అటవీ ప్రాంత గ్రామాలకు ఈ రహదారి నిర్మాణం ఎంతో ఉపశమనం కలిగించనుంది. వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా గ్రామాలకు చేరుకోలేని పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు బీటీ రహదారి నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు సౌలభ్యం కలగనుంది.మంత్రి సీతక్క చొరవతో రహదారి పనులు ప్రారంభం కావడంతో కామరాం, కర్నగండి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మహిళలు, యువకులు కూడా పాల్గొని మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో పలువురు నాయకులు రహదారి నిర్మాణంపై హామీలు ఇచ్చినప్పటికీ అవి అమలు కాలేదని, అయితే సీతక్క మాత్రం ఇచ్చిన మాట నిలబెట్టుకొని పనులు ప్రారంభం చేయించారని అన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న నాయకురాలిగా ఆమెను కొనియాడారు.రహదారి నిర్మాణంతో కొత్తగూడ మండలంలోని ఈ ప్రాంత గ్రామాలు అభివృద్ధి బాటలో ముందుకు సాగనున్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తొర్రూరు కాంగ్రెస్‌లో కుంపటి పటి రాజకీయాలు



**- కాకిరాల, కిశోర్ రెడ్డిల తీరుపై**

**డాక్టర్ సోమేశ్వరరావు ధ్వజం**

**తొలి సమయం తొర్రూరు మార్చ్ 5**

తొర్రూర్ మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిం చారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలి చిన కాంగ్రెస్ అభ్యర్థులు వారి ఓటమికి గల కారణాలను వెల్లడిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరా డామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడం లేద న్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్‌గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు. ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు. ద్రోహ బుద్ధి అనేది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమ న్నారు.వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు. వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్య ర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు.దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.వారు పార్టీలో ఉండటం వల్ల పార్టీకి లాభం జరగకపోగా నష్టం ఎక్కువగా జరుగుతోందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు సంబంధాలు ఉన్నాయన్నారు.

వీరు పెట్టిన అభ్యర్థులకు దయాకర్ రావు మద్దతు పలికాడని, దానికి సంబంధించిన వీడి యో ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మహిళ నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల,కిషోర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అలాంటి నమ్మకద్రోహులను పార్టీ నుండి తరిమి కాంగ్రెస్ ను కాపాడు కోవాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్య క్షురాలు నిలబెట్టిన అభ్యర్థులను ఓడిస్తామని తమతో పలుసార్లు చెప్పారని, వారు ఈనాడు పార్టీ కోసం పనిచేయలేదని, ఇలాంటి చీడపురుగులను పార్టీ నుండి తరిమివేయాలని అధిష్టానాన్ని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్ రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు పాల్గొన్నారు.

# రెండేండ్లు దాటిన పిల్లలను

## అంగన్‌వాడీకి పంపాలి :

## సర్పంచ్ ప్రేమిందర్



**తొలిసమయం, లక్ష్మిదేవిపల్లి, మార్చి 5 :**

30 నెలలు నిండిన పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని హమాలీ కాలనీ సర్పంచ్ గుగులోత్ ప్రేమిందర్ అన్నారు. గురువారం లక్ష్మిదేవిపల్లి మండల పరిధిలోని హమాలీ కాలనీ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సర్పంచ్ ప్రేమిందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యనందిస్తారని, అలాగే పౌష్టికాహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి రాజు, పంచాయతీ సెక్రటరీ భవాని, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న డబ్బులు

## వెంటనే చెల్లించాలి

**రైతుల ధర్నారెండు నెలలు గడిచినా అందని రూ.5 కోట్ల చెల్లింపులు**

**గంగారం మండలం పెద్ద ఎల్లాపురంలో**

**రైతుల ఆందోళన**



**తొలి సమయం కొత్తగూడ 05 ఫిబ్రవరి 2026**

గంగారం మండలం పెద్ద ఎల్లాపురం గ్రామంలో మొక్కజొన్న రైతులు గురువారం ధర్నాకు దిగారు. తాము విక్రయించిన మొక్కజొన్న ధాన్యానికి రెండు నెలలు గడిచినా ఇప్పటికీ చెల్లింపులు అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గ్రామానికి చెందిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన సుమారు 234 మంది రైతులు తమ మొక్కజొన్న ధాన్యాన్ని విక్రయించగా దానికి సంబంధించిన సుమారు రూ.5 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. డబ్బులు అందకపో వడంతో తదుపరి పంటకు పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోయారు. అలాగే అప్పుగా తీసుకున్న డబ్బులకు వడ్డీలు పెరుగుతున్నాయని తమ ఆర్థిక పరిస్థితి మరింత కష్టంగా మారిందని తెలిపారు.పీఏసీఎస్ కేంద్రంలో జరుగుతున్న అక్రమాల వల్లే తమ చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయా..? లేక అధికారుల నిర్లక్ష్యమే కారణమా..? అని రైతులు ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న మొక్కజొన్న బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.